# 307.

"శిశువును చూచి సాగిలపడి ఆయనను పూజించిరి"

మత్తయి 2:11

1. ఓ సద్భక్తులారా లోక రక్షకుండు
బేత్లె హేమందు నేడు జన్మించెన్
రాజాధిరాజు ప్రభువైన యేసు
నమస్కరింప రండి నమస్కరింప రండి
నమస్కరింప రండి యుత్సాహముతో

2. సర్వేశ్వరుండు నరరూపమెత్తి
కన్యకుబుట్టి నేడు వేంచేసెన్
మానవజన్మ మెత్తిన శ్రీయేసు
నీకు నమస్కరించి నీకు నమస్కరించి
నీకు నమస్కరించి పూజింతుము

3. ఓ దూతలారా యుత్సహించి పాడి
రక్షకుండైన యేసున్ స్తుతించుడి
పరాత్పరుండ నీకు స్తోత్రమంచు
నమస్కరింపరండి నమస్కరింపరండి
నమస్కరింపరండి యుత్సాహముతో

4. యేసు ధ్యానించి నీ పవిత్రజన్మ
మీ వేళ స్తోత్రము నర్పింతుము
అనాది వాక్యమాయె నరరూపు
నమస్కరింపరండి నమస్కరింపరండి
నమస్కరింపరండి యుత్సాహముతో